ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

ఆదివారం 22 -12-2024 జనరల్ 1

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రధాని మోదీ.. నెటిజెన్ తాతను కలిసి ఆప్యాయంగా మాట్లాడి..!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 21 : ప్రధాని నరేంద్ర మోదీ కువైట్ వెళ్తున్నట్లు తెలుసుకున్న ఓ నెటిజెన్.. అక్కడే ఉంటున్న తన తాతను కలవాలంటూ కోరింది. దీనికి స్పందించిన ప్రధాని సరేనని చెప్పాడు. ఇచ్చిన మాట ప్రకారం కువైట్ పర్యటనలో భాగంగా శనివారం నెటిజెన్ తాత 101 ఏళ్ల మంగళ్ సేన్ హండాను కలిశారు. ఆప్యాయంగా పలకరించి మరీ ఆనతో కలిసి ఫొటో దిగారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంతో అంతా తెగ సంబుర పడిపోతున్నారు.



### శ్రీ తేజ్‌ని పరామర్శించిన మంత్రి కోమటి రెడ్డి.. రూ.25 లక్షల చెక్ అందజేత..



2లో

### మాజీ భార్యపై రివేంజ్.. 20 సంచుల చిల్లర నాణాలతో భరణం..!.




3లో

### అరబిక్ భాషలో రామాయణం, మహాభారతం.. కువైట్‌లో బుక్స్ రిలీజ్..




3లో

### కొత్త 500,1000 నోట్లపై మోడీ కీలక ప్రకటన.. వీడియో వైరల్....




3లో



## తెలంగాణ అసెంబ్లీ నిరవధిక వాయిదా.. మొత్తం ఎన్ని గంటలంటే..?

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 21:హాట్ హాట్‌గా కొనసాగిన తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నిరవధిక వాయిదా పడ్డాయి. ఈనెల 9న ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాలు 16వ తేదీకి వాయిదా వేశారు. మళ్లీ రెండవ రోజు (సోమవారం) ప్రారంభమైన అసెంబ్లీ.. శు క్రవారంతో 7 రోజులు సమావేశాలు వాడీవేడిగా సాగాయి. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా పలు కీలక చర్చలపై చర్చ జరిగింది. అంతేకాకుండా పలు బిల్లులకు ఆమోదం లభించింది. ఏడు రోజులు అసెంబ్లీ సమావేశాలు కొనసాగగా.. పని గంటలు 37 గంటల 44 నిమిషాలు నడిచాయి. సభలో 39 ప్రశ్నలకు సమాధానమిచ్చారు. ప్రభుత్వం, ప్రతిపక్షాల మధ్య సభ రసవత్తరంగా సాగింది. అనంతరం సభ నిరవధిక వాయిదా

మిగతా 2లో

# సీఎం రేవంత్ రెడ్డి వైల్డ్ ఫైర్...



## నన్నెందుకు తిడుతుండ్రు.. అల్లు అర్జున్ కాలు, కన్ను పోయిందా..?

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 21 : ఈనెల 4న పుష్ప-2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనలో ఓ మహిళ మృతి చెందగా మరో.. బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి. కాగా ఈ ఘటనను సీరియస్ గా తీసుకున్న ప్రభుత్వం తొక్కిసలాట ఘటనపై కేసులు నమోదు చేసుకొని.. పలువురిని అరెస్ట్ చేశారు. ఇందులో ఈ కేసుల్లో ఏ1 గా ఉన్న హీరో అల్లు అర్జున్ ను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే ఆయనకు వెంటనే మధ్యంతర బెయిల్ మంజూరు అయింది. కాగా ఈ ఘటనపై శనివారం తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. హీరో అల్లు అర్జున్ ఒక్క రోజు పోలీస్ స్టేషన్ లోకి వెళ్లినందుకు.. సినిమా ఇండస్ట్రీ మొత్తం ఆయన్ను పరామర్శించి, నన్ను తిడుతున్నారని అన్నారు. అలాగే ఈ ఘటనలో హీరో కాలు పోయిందా, కన్ను పోయిందా, కిడ్నీ పోయిందా.. ఎందుకు ఆయన్ను పరామర్శిస్తున్నారు. కానీ తొక్కిసలాటలో గాయపడిన బాలుడుని పరామర్శించేందుకు ఒక్కరు కూడా ఎందుకు ముందుకు రాలేదని సభలో సీఎం ప్రశ్నించారు. అసలు సినిమా ఇండస్ట్రీ ప్రముఖులు ఏం కోరుకుంటున్నారో తెలియడం లేదని.. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. అంతకు మందు సీఎం మాట్లాడుతూ.. ఇక తెలంగాణలో టికెట్ల ధరల పెంపు ఉండదని.. ప్రీమియర్, బెన్ ఫిట్ షోలకు తాను అధికారంలో ఉన్నంతకాలం ఉండదని తేల్చి చెప్పారు.



## నా క్యారెక్టర్‌ను ఒక్క ఘటనతో తక్కువ చేశారు... కానీ... ఎవరినీ బ్లేమ్ చేయను

- నా పిల్లలు కూడా శ్రీతేజ్ అంత వయసులోనే ఉన్నారు
- పిల్లలు తొక్కిసలాటలో ఉన్నారని తెలిసీ అలా చేసేవ్యక్తిని కాదు
- అనుమతి ఇస్తే..

ఇప్పుడు కూడా ఆస్పత్రికి వెళ్లి పరామర్శిస్తా : అల్లు అర్జున్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 21 : పుష్ప-2 ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై అసెంబ్లీలో ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ప్రస్తావించగా సీఎం స్పందించారు. దీనిపై అల్లు అర్జున్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అసలు ఈ మీడియా సమావేశం ఏర్పాటు చేసిన ముఖ్య కారణం తన వ్యక్తిత్వ హననం అని చెప్పుకొచ్చారు. తాను ఎవరిని బ్లేమ్ చేయడం లేదు అని అంటూనే తన గురించి చాలా తప్పుడు ప్రచారం, అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. కొన్నిసార్లు మిస్ కమ్యూనికేషన్ వల్ల కూడా ఇలా జరగొచ్చు కాబట్టి తాను ఎవరిని బ్లేమ్ చేయడం లేదని ఏ డిపార్ట్మెంట్ ని బ్లేమ్ చేయడం లేదని అన్నారు. అలాగే తాను ఏ పొలిటికల్ లీడర్‌ని అలాగే

మిగతా 2లో

## రెడ్ హ్యాండెండ్‌గా దొరిగిన దొంగ.. చెప్పేవన్నీ పచ్చి అబద్దాలే..




- ఈడీకి, మోడీకి ఎవ్వరికీ భయపడం.. కేటీఆర్..

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 21:అసెంబ్లీ సమావేశాల అనంతరం మాజీ మంత్రి కేటీఆర్ అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడారు. శాసన సభ చరిత్రలో ఎప్పుడు చెప్పని విధంగా అబద్ధాలు చెప్పారని కేటీఆర్ ఆరోపించారు. రైతుబంధు డబ్బులు ఎగ్గొట్టారు.. రైతుబంధు దుర్వినియోగం అయ్యిందని ప్రభుత్వం పచ్చి అబద్ధాలు చెబుతోందని ఆరోపించారు. పత్తి రైతులు ఎనిమిది నెలలు పంట పండిస్తారు.. పత్తి రైతులకు రెండో విడత రైతుబంధు ఇవ్వరా? అని ప్రశ్నించారు. పత్తి రైతులు, కంది రైతులు మోసపోకండి..

మిగతా 2లో

## చేతగానోడికి ఏతులెక్కువ.. సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు సెటైర్లు



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 21: రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు వాడీవేడిగా కొనసాగాయి. 7 రోజుల పాటు సాగిన సమావేశాలు.. నిరవధిక వాయిదా పడ్డాయి. ఈ క్రమంలో బీఆర్ఎస్ఎల్పీ ఆఫీసులో హరీష్ రావు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో వ్యాఖ్యలు చేశారు. ఈరోజు సీఎం తీరు గజ్జెల లాగు వేసుకొని కొరడాతో తనని తానే కొట్టుకున్నట్లు ఉందని విమర్శించారు. సీఎం కాబట్టి మైక్ దొరికింది అని మాట్లాడారు.. తమకు మాత్రం మైక్ ఇవ్వనివ్వలేదని అన్నారు. సీఎం అబద్ధాల్లో గిన్నిస్ బుక్ రికార్డ్‌లోకి ఎక్కుతారని ఎద్దేవా చేశారు. సీఎం మాట్లాడిన రెండు గంటల ప్రసంగంలో అన్ని అబద్ధాలేనని అన్నారు. ఫార్మా సిటీలో విలువైన భూములు సేకరించి.. అగ్గువకు కంపెనీలకు ఇచ్చామన్నారు.. ఒక్క కంపెనీకి

మిగతా 2లో


## ఆరు గ్యారెంటీలు అమలు చేయలేకపోతున్నాం..

### అసెంబ్లీలో సీఎం రేవంత్ కామెంట్స్..



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 21: గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీల ను అమలు చేయలేకపోతున్నామని, అందుకు ప్రధాన కారణం గత ప్రభు త్వమేనని సీఎం రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో రైతు భరోసా, రైతు రుణమాఫీ పై చర్చ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్ల కాలంలో రాష్ట్ర సంపద మొత్తం బీఆర్ఎస్ గూటికే చేరిందని ఆరోపించారు. ఇప్పటికిప్పుడు ఆ పార్టీ తలచుకుంటే రాష్ట్రానికి ఉన్న రూ.7 లక్షల

మిగతా 2లో



2

## కువైట్ పర్యటనలో ప్రధాని మోదీ.. ఘనంగా స్వాగతం పలికిన కువైట్ ఎమిర్

### సినీ ఇండస్ట్రీపై తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం..

## పవన్ కళ్యాణ్ స్పందన



2లో

హైదరాబాద్, రాజన్న సిరిసిల్ల, మహబూబ్ నగర్, జనరల్

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

ఆదివారం 22 -12-2024



# ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు.. సీఎం చంద్రబాబు సమీక్ష

**ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, డిసెంబర్ 21:** బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం అంతకంతకు బలపడుతోంది. మరికొన్ని గంటల్లో వాయుగుండంగా మారుతుందని ఐఎండీ ఇప్పటికే ప్రకటించిన విషయం విదితమే.. ఏపీ తీరానికి సమాంతరంగా పయనిస్తూ మయన్మార్ వైపు వెళ్ళే సూచనలు కనిపిస్తున్నాయి. దీని ప్రభావం కాకినాడ నుంచి శ్రీకాకుళం జిల్లా వరకు తీవ్రంగా ఉండనుంది. గంటకు 5 కిలోమీటర్ల కి.మీ వేగంతో ఈశాన్య దిశగా కదులుతూ ఏపీ తీరానికి సమాంతరంగా పయనించే అవకాశం ఉందని పేర్కొంది ఐఎండీ.. దీని ప్రభావంతో ఉత్తరాంధ్రలో కొన్ని చోట్ల భారీ వర్షాలు కురుస్తున్నాయి.. తీరం వెంబడి బలంగా గాలులు వీస్తున్నాయి.. అయితే, అల్పపీడన ప్రభావంతో ఉత్తరాంధ్రలో కురుస్తున్న భారీ వర్షాలపై సమీక్ష నిర్వహించారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. సీఎంవో అధికారులు ఆయా జిల్లాల్లో ప్రస్తుత పరిస్థితులపై ముఖ్యమంత్రికి వివరించారు. కలెక్టర్లు, జిల్లా స్థాయిలో అధికారులు తీసుకుంటున్న చర్యలు, అప్రమత్తతపై వివరించారు.



# నా క్యారెక్టర్‌ను ఒక్క ఘటనతో తక్కువ చేశారు... కానీ... ఎవరినీ బ్లేమ్ చేయను.

గవర్నమెంట్ ని కూడా బ్లేమ్ చేయడం లేదని అన్నారు. నిజానికి గవర్నమెంట్ తమతో చాలా బాగుందని ఎందుకంటే మాకు థియేటర్లకు మంచి టికెట్ రేట్ పెంచుకునే అవకాశం కల్పించిన ప్రభుత్వంతో తమకు అంతా బానే ఉందని చెప్పుకొచ్చారు. నేను ఈ ప్రెస్ మీట్ పెట్టడానికి ముఖ్య కారణం నేను ఇలా బిహేవ్ చేశాను అంటూ ప్రచారం చేస్తున్నారు. నా మీద ఇలా తప్పుడు ఆరోపణలు పడేసరికి నాకు చాలా బాధ కలిగిస్తుంది.


ఒకరకంగా ఇది వ్యక్తిత్వ హననం. నేను 20 ఏళ్ల నుంచి ఎప్పుడు ఇలాంటి వ్యవహారంలో లేను నన్ను 20 ఏళ్ల నుంచి చూస్తున్నారు కదా నేను ఎప్పుడైనా ఇలా చేస్తానా? ఇలా అంటానా ఇలా మాట్లాడగలనా కానీ అలా అన్నాను అని అన్నప్పుడు చాలా బాధ వేస్తుంది. జరిగిందంతా ఏది నిజం కాదు.

నా గురించి తప్పుడు సమాచారం బయటకు వెళుతోంది.. అలాగే నా మీద తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. అలాగే నా వ్యక్తిత్వ హననం చేసినప్పుడు చాలా బాధ కలుగుతుంది. ఈ సినిమా చేసి పెద్ద సక్సెస్ అయ్యి ఆ సక్సెస్ అంతా పక్కన పడేసి గత 15 రోజులుగా నేను ఇక్కడే కూర్చుని అన్ని ఫంక్షన్స్ అన్ని ప్రోగ్రాములు అన్ని సెలబ్రేషన్స్ అన్ని క్యాన్సిల్ చేసుకుని పబ్లిక్ ఫంక్షన్ పెట్టాలనుకున్నా అవి కూడా ఆపేసి ఒక్కడినే ఇక్కడ కూర్చుని ఇలాంటి టైం ఎలా ఉండేది నేను ఎలా ఉండాల్సిన టైం ఇలా అయిపోయింది ఏంటి అని ఇంట్లోనే కూర్చున్నాను. నేను ఎక్కడికి వెళ్లలేక పోతున్నాను, ఆఫీస్ కి వెళ్ళలేకపోతున్నాను నేను సొంతగా సినిమా తీశాను. మూడేళ్లు కష్టపడిన తీసిన సినిమాని కూడా థియేటర్ కి వెళ్లి చూడలేకపోతున్నాను. నేను నా సినిమా థియేటర్లో ఎలా ఉందో చూడలేదు.. నేను నేర్చుకునే అతిపెద్ద ఎడ్యుకేషన్ అదే.ఎందుకంటే రాబోయే సినిమాలో ఎలా ఉండాలి అనేది నేను వీటి ద్వారానే నేర్చుకోవాలి.

నేను మీకు మంచి సినిమా ఇవ్వాలంటే కచ్చితంగా నేను థియేటర్ కి వెళ్లి నేర్చుకుంటా.. ఇలాంటి టైంలో కూడా నేను ఒక్కడినే 15 రోజులు కూర్చుని అయ్యేది అయింది. మన తప్పేమీ లేదు నేను ఉన్న చోట జరిగింది కానీ నా వల్ల జరగలేదు కానీ నేను అక్కడ ఉన్నాను కాబట్టి ఆ రోజు జరిగిందానికి క్షమాపణలు కోరుతున్నాను అని చెప్పుకొచ్చారు.

# మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం.. ఏపీ సర్కార్ కీలక నిర్ణయం

**ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, డిసెంబర్ 21:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కొన్నింటిని వరుసగా అమలు చేస్తూ వస్తోంది.. ఇక, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై కూడా త్వరలోనే అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం సిద్ధం అవుతున్నట్టుగా తెలుస్తోంది.. గతంలోనే.. ఈ పథకం అమలు చేస్తారనే ప్రచారం జరిగినా.. అది కార్యరూపం దాల్చలేదు.. అయితే, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై కీలక నిర్ణయం తీసుకుంది కూటమి ప్రభుత్వం.. మహిళలకు ఫ్రీ బస్సు స్కీమ్ అమలులో ఉన్న రాష్ట్రాలలో పర్యటించడానికి మంత్రుల కమిటీ ఏర్పాటు చేసింది.. ఏపీ రవాణా శాఖ మంత్రి చైర్మన్‌గా.. హోంమంత్రి, మహిళా శిశు సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రులు ఈ కమిటీ సభ్యులుగా చేర్చింది ప్రభుత్వం.. ఇక, ఈ కమిటీ కన్వీనర్ గా రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీని నియమించింది.. కమిటీ సమావేశాలు నిర్వహించడం, కమిటీ ఇచ్చే సమాచారం పొందుపరచడం వంటి బాధ్యలను కన్వీనర్‌కు అప్పగించింది.. సాధ్యమైన oత త్వరగా సదరు రాష్ట్రాల్లో పర్యటనలు ముగించి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది ప్రభుత్వం.. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.. ఇక, వచ్చే నెల అంటే 2025 జనవరి 2వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర కేబినెట్ సమావేశం జరగనుంది.. ఈ సమావేశంలో రాజధాని అమరావతి నిర్మాణాలు.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంపై కూడా చర్చించే అవకాశం ఉన్నట్టుగా తెలుస్తోంది..



## ఇంద్రకీలాద్రిపై పోటెత్తిన భవానీలు.. దీక్షల విరమణ ప్రారంభం..



**ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, డిసెంబర్ 21:** బెజవాడ దుర్గమ్మ ఆలయంలో భవానీ దీక్ష విరమణలు ప్రారంభమయ్యాయి.. శనివారం నుంచి ఈ నెల 25వ తేదీ వరకు దీక్షా విరమణలు జరగనున్నాయి.. దీంతో సుమారు రోజుకి 50 వేలకు మంది పైగా భక్తులు వస్తారన్న అంచనా వేస్తున్నారు అధికారులు.. 7 లక్షల మంది భవానీ దీక్షాధారులు ఐదు రోజుల్లో గిరి ప్రదక్షిణ పూర్తి చేసి, ఇరుముడులు మల్లికార్జున మహా మండపంలో సమర్పించే విధంగా ఏర్పాట్లు చేశారు అధికారులు.. తొలి రోజున అమ్మవారికి సుప్రభాత సేవ, స్నపనాభిషేకం, అలంకరణ ఇచ్చిన తర్వాత అంటే ఉదయం 6.30 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు భక్తులను దర్శనానికి అనుమతించనున్నారు అధికారులు.. ఇక, భవానీ దీక్షల విరమణకు సంబంధించిన ఏర్పాట్లపై కీలక వ్యాఖ్యలు చేశారు విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు..

## తెలంగాణ అసెంబ్లీ నిరవధిక వాయిదా.. మొత్తం ఎన్ని గంటలంటే..?

పడింది..కాగా..ఈ సమావేశాల్లో సభ మొత్తం 8 బిల్లులకు ఆమోదం తెలిపింది. చివరి రోజు రైతుభరోసాపై స్వల్ప వ్యవధి చర్చ జరిగింది. అనంతరం నిరవధిక వాయిదావేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రకటించారు. చివరి రోజు శుక్రవారం రైతు భరోసా, రైతు రుణమాఫీ, 24 గంటల కరెంటుపై ప్రతిపక్షం, ప్రభుత్వం మధ్య వాడీవేడీ చర్చ జరిగింది. చివరలో అల్లు అర్జున్ అరెస్టు వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.

## ఆరు గ్యారెంటీలు అమలు చేయలేకపోతున్నాం..

కోట్లు అప్పు కట్టేయగలదని సెటైర్లు వేశారు. అధికారంలో ఉన్ననాడు బీఆర్ఎస్ ప్రతీది వ్యాపారంగానే మార్చేసిందని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ రుణమాఫీ రైతుల వడ్డీలకే సరిపోయిందని ధ్వజమెత్తారు. ఇచ్చిన మాట కట్టుబడి సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్ర కలను సాకారం చేశారని.. ఆమె ఇంటికెళ్లి కేసీఆర్ ఫ్యామిలీ కాళ్లు మొక్కిందని గుర్తు చేశారు.

కానీ, కృతజ్ఞత మరిచి బీఆర్ఎస్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రాన్ని రూ.7 లక్షల కోట్ల అప్పుల భారంతో తమకు అప్పగించారని తెలిపారు. 16 మంత్రి సీఎంలు కలిసి రూ.72 వేల కోట్ల అప్పులు చేస్తే.. రూ.72 వేల కోట్ల అప్పుతో అనేక ప్రాజెక్టులు చేపట్టారని ఆరోపించారు.

## శ్రీ తేజ్‌ని పరామర్శించిన మంత్రి కోమటి రెడ్డి..
# రూ.25 లక్షల చెక్ అందజేత



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 21:** ఇక నుంచి బెనిఫిట్ షోలకు అనుమతులిచ్చేది లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. సంధ్య థియేటర్ లో పుష్ప 2 బెనిఫిట్ షోకు అనుమతి లేకుండా.. హీరో వెళ్లడం కరెక్ట్ కాదన్నారు. ఆరోజు జరిగిన దుర్ఘటనపై అసెంబ్లీలో మాట్లాడిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. మృతురాలు రేవతి కుటుంబానికి తమ ఫౌండేషన్ నుంచి రూ. 25 లక్షలు ఇస్తామన్నారు. శ్రీతేజ ఆస్పత్రి ఖర్చులన్నీ ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. మరోవైపు.. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని సీఎం రేవంత్ రెడ్డి కిమ్స్ ఆస్పత్రికి వెళ్లవల్సిందిగా ఆదేశించారు. ఈ క్రమంలో.. ఆయన కిమ్స్ ఆస్పత్రికి వచ్చారు. సంధ్యా థియేటర్ తొక్కిసలాట ఘటనలో శ్రీ తేజ తీవ్రంగా గాయపడ్డాడు. అతను ఆరోజు నుంచి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. ప్రస్తుతం పిల్లాడి బ్రెయిన్ పని చేయడం లేదని డాక్టర్లు చెబుతున్నారు. ఈ క్రమంలో.. కిమ్స్ ఆస్పత్రికి చేరుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. శ్రీతేజను పరామర్శించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కిమ్స్ ఆసుపత్రిలో శ్రీ తేజ ఆరోగ్యంపై మంత్రి ఆరా తీశారు. అనంతరం.. శ్రీ తేజ తండ్రికి రూ.25 లక్షల చెక్ ను మంత్రి అందించారు. ఈ క్రమంలో.. శ్రీతేజ కుటుంబానికి అన్ని రకాల సహాయం అందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హామీ ఇచ్చారు.

# భూభారతి ఒక తిరోగమన చర్య : ఎమ్మెల్సీ కవిత ఫైర్



**ఇయ్యాల్టి న్యూస్,హైదరాబాద్, డిసెంబర్ 21:** భూభారతి చట్టం ఒక తిరోగమన చర్య అని..భూభారతి భూహారతి అయ్యేటట్లు కనిపిస్తుం దని, భూమాత పోర్టల్ భూమేతకే దారి తీస్తుందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. శాసనమండలిలో భూభారతి బిల్లు చర్చలో కవిత మాట్లాడారు. తెలంగాణ రైతులకు రక్షణ కవచం ధరణి అని...ధరణి వచ్చిన తర్వాత భూమోసాలు ఆగిపోయాయని.. ధరణితో ఆటలాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చరిత్ర క్షమించదని.. ప్రజలు వెంటబడి మరీ ధరణిని తిరిగి సాధించుకుంటారని కవిత జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అంటే భూ రక్షణ సమితి అని రైతులు, ప్రజలు అనుకుంటున్నారని, భూచట్టాలలో ఏమైనా సమస్యలు వస్తే వాటిని పరిష్కరించుకొని ముందుకెళ్లాలి తప్పా వ్యవస్థనే రద్దు చేయడం సరికాదన్నారు. ధరణిలో కుట్ర కోణం ఉన్నదని ప్రభుత్వం చెప్పడం దారుణమన్నారు. మాతృభూమి కోసం సైనికుడు ప్రాణమిస్తే.. సాగుభూమి కోసం రైతు ప్రాణమిస్తాడని, తెలంగాణలో 2.8 కోట్ల ఎకరాల భూమి ఉందని..అందులో 1.5 కోట్ల ఎకరాలు సాగు భూమి ఉందని, 17.8 లక్షల ఎకరాలు మాత్రమే వివాదాల్లో ఉందని కవిత పేర్కొన్నారు.

## రైతు భరోసాపై సందేహాలు అవసరం లేదు..
# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు...

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 21:** రాష్ట్రంలో రైతుల సంక్షేమం తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా పథకం గురించి తన అభిప్రాయాలను పంచుకున్నారు. రైతు భరోసా పథకంపై వివిధ అంశాలను ఆయన వెల్లడించారు. రైతు భరోసా పై ఎలాంటి అనుమానాలు అవసరం లేదని, ఇందిరాగాంధీకి ఉన్న చరిత్ర అందరికీ తెలుసునని అన్నారు. రైతు బందు ఉద్దేశం వ్యవసాయ పెట్టుబడికి సహాయం చేయడమని ఆయన అన్నారు. గత ప్రభుత్వం రైతు బంధు పథకం కింద రూ. 72 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. అయితే, ఈ పథకంలో అనేక అవకతవకలు చోటు చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, కేసీఆర్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం కొనసాగించారు. కేసీఆర్ అనుభవం, నాయకత్వాన్ని మేము అంగీకరిస్తున్నాం. కానీ, కొన్ని ముఖ్యమైన అంశాలను తెలుసుకోవాలని.. కేవలం గొప్పగా మాట్లాడటం కాదు, పేద రైతు వరకు ప్రభుత్వ పథకాలు అందించాలని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి తన నాయకత్వంలో రైతుల రుణమాఫీ చేయడం విధానాన్ని తెలిపారు. మేము రైతుల రుణమాఫీకి ముందుగానే చర్యలు తీసుకున్నామని, రైతులపై వడ్డీ భారం ఉండకూడదు కాబట్టి మేము ముందుగానే పని చేశామని ఆయన అన్నారు.



## రెడ్ హ్యాండెండ్‌గా దొరిగిన దొంగ.. చెప్పేవన్నీ పచ్చి అబద్దాలే..

రైతు ఆత్మహత్యలపైనా ఈ ప్రభుత్వం అబద్ధాలు చెబుతోందన్నారు. రైతుబంధు మొదలయ్యాక రైతుల ఆత్మహత్యలు తగ్గాయని కేటీఆర్ తెలిపారు. రైతు బంధు ఎగ్గొట్టేందుకే క్యాబినెట్ సబ్ కమిటీ అని పేర్కొన్నారు. రైతు రుణమాఫీ విషయంలో వాళ్ళ డొల్లతనం బయట పడింది.. సీఎం 100 శాతం రుణమాఫీ అయింది అంటే.. వాళ్ళ ఎమ్మెల్యేలే 70 శాతం అని చెప్తున్నారన్నారు. ఏ గ్రామంలో కూడా పూర్తిగా రుణమాఫీ కాలేదని కేటీఆర్ తెలిపారు. రుణమాఫీ చేయలేదు.. రైతు బంధు ఇవ్వలేదు అని తాము అడిగితే సీఎంకు కోపం వచ్చిందన్నారు. ప్రభుత్వం కాకి లెక్కలు తాము నమ్మడం లేదని కేటీఆర్ అన్నారు. రూ.26,775 కోట్లు రైతు భరోసా రైతులకు భాకీ ఉన్నారు.. రైతు బంధుకు రాంరాం చెప్పే ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ తెలిపారు.

కాబట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరం కలసి కాంగ్రెస్‌కి బుద్ధి చెప్పండని కోరారు.మరోవైపు.. అసెంబ్లీలో కేసీఆర్ గురించి చాలా చిల్లర మాటలు మాట్లాడారని కేటీఆర్ అన్నారు. ఎన్ని అబద్ధాలు చెప్పినా ప్రజలు నమ్మరని తెలిపారు. 6 గ్యారంటీలు ఇవ్వని కాంగ్రెస్ నాయకులను గల్లా పట్టి అడగండని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర వ్యాప్తంగా తీసుకున్న కార్యక్రమాల పట్ల భయపడుతున్నారన్నారు. మరోవైపు.. తనపై ఎన్ని కేసులు పెట్టినా భయపడనని అన్నారు. ఈడీకి భయపడం.. మోడీకి భయపడమని తెలిపారు. ఎన్ని కేసులు పెట్టినా వెనుకడుగు వేయమని కేటీఆర్ పేర్కొన్నారు. తమకు న్యాయస్థానాల మీద నమ్మకం ఉందని చెప్పారు.

## చేతగానోడికి ఏతులెక్కువ.. సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు సెటైర్లు

కూడా ఇవ్వలేదు.. ఇంకా తక్కువకు ఇవ్వడం ఎలా ఉంటుందని హరీష్ రావు అన్నారు. రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తా అని సవాలు విసిరాను.. రుణమాఫీ, రైతు భరోసా, రైతు భీమాపై క్లారిటీ ఇవ్వలేదని హరీష్ తెలిపారు. మరోవైపు.. ఎస్ఎల్బీసీని బీఆర్ఎస్ ఒక్క కిలోమీటర్ కూడా తవ్వలేదని అన్నారు.. తాము 11 కిలోమీటర్లకు పైగా తవ్వామని హరీష్ రావు చెప్పారు.

అసెంబ్లీలో అల్లు అర్జున్ వ్యవహారంపై సీఎం మాట్లాడారు.. తమకు మైక్ ఇవ్వమంటే ఇవ్వలేదని అన్నారు. అయినా తొక్కిసలాటలో ఆ మహిళ చనిపోవడం దురదృష్టకరం అని హరీష్‌రావు తెలిపారు. మీ సొంత గ్రామంలో మాజీ సర్పంచ్ మీ తమ్ముడు పేరు రాసి చనిపోయారు.. మీ తమ్ముడుని ఎందుకు అరెస్ట్ చేయలేదని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. వాంకిడిలో విద్యార్థిని శైలజ చనిపోతే ఎందుకు పరమర్శించలేదని అన్నారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, గంగుల ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

## కువైట్ పర్యటనలో ప్రధాని మోదీ.. ఘనంగా స్వాగతం పలికిన కువైట్ ఎమిర్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 21 :** రెండు రోజుల పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ శనివారం కువైట్ చేరుకున్నారు. ఈ పర్యటనలో ప్రధాని మోదీ గల్ఫ్ దేశ ముఖ్య నాయకులతో సమావేశమై, ద్వైపాక్షిక అంశాలపై చర్చలు జరుపుతారు. ఇక కువైట్‌లో ఉంటున్న భారతీయులను కలుసుకుంటారు.కువైట్ ఎమిర్ షేర్ మొషల్ అల్ అహ్మద్ అల్ జాబర్ అల్ సభాహ్ ప్రధాని మోదీకి ఘన స్వాగతం పలికారు. దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత కువైట్ సందర్శించిన తొలి ప్రధాని మోదీ.. 1981లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ కువైట్ సందర్శించారు. పర్యటనలో భాగంగా రక్షణ, భద్రతా సహకారాన్ని బలోపేతం చేయడం ఈ పర్యటన ప్రధాన ఉద్దేశం అని భారత అధికారులు స్పష్టం చేశారు. ద్వైపాక్షిక పెట్టుబడుల ఒప్పందం, రక్షణ సహకార ఒప్పందం కోసం కువైట్ తో చర్చలు జరుగుతున్నాయని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ పర్యటనలో ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం అయ్యే అవకాశం ఉందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖల కార్యదర్శి అరుణ్ కుమార్ ఛటర్జీ అన్నారు.

## సినీ ఇండస్ట్రీపై తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం.. పవన్ కళ్యాణ్ స్పందన

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 21:** తెలంగాణలో సినిమా పరిశ్రమపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు సినీ పరిశ్రమలో కలకలం రేపుతున్నాయి. తాను అధికారంలో ఉన్నంతవరకు ప్రీమియర్ షోస్ ఉండవని, టికెట్ల ధరలు పెంచేది లేదని సీఎం శనివారం అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. కాగా ఈ వ్యవహారంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. తెలుగు చిత్ర పరిశ్రమ ఏపీకి తరలి రావాలని పిలుపునిచ్చారు. ఏపీలోని అల్లూరి జిల్లా అనంతగిరి మండలం గిరిజన ప్రాంతాల్లో పర్యటిస్తున్న పవన్‌కల్యాణ్ సినీ రంగంపై మాట్లాడారు. గిరిజన ప్రాంతాల్లో చాలా సుందరమైన ప్రదేశాలున్నాయని, సినిమా పరిశ్రమ ఇక్కడికి వచ్చి సినిమా షూటింగ్‌లు చేయాలని సూచించారు. విదేశాల్లో ఉండే అందమైన ప్రదేశాలు గిరిజన, పల్లె ప్రాంతాల్లోనూ ఉంటాయని తెలిపారు. ఇటువంటి స్థలాల్లో షూటింగ్‌లు చేస్తే గిరిజనులకు ఉపాధి లభిస్తుందని అన్నారు.

## రైతుబంధు ఎగ్గొట్టి అసమర్థత బయట పెట్టుకున్నారు : కేటీఆర్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, డిసెంబర్ 21:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం మీద విరుచుకు పడ్డారు. రైతులకు ఇవ్వాల్సిన రైతుబంధు ఎగ్గొట్టి రేవంత్ రెడ్డి మరోసారి తన అసమర్థతను బయటపెట్టుకున్నారని విమర్శించారు. తాము అధికారంలో ఉన్నపుడు రైతుబంధు సకాలంలో అందించామని, రైతు ఆత్మహత్యలు దాదాపుగా ఆగిపోయాయని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రైతుబంధు ఆపేసి మళ్ళీ రైతులను ఆత్మహత్యల వైపు ప్రేరేపిస్తోందని మండిపడ్డారు. రైతుబంధు దుర్వినియోగం అయిందని రేవంత్ రెడ్డి పచ్చి అబద్దాలు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పత్తిపంట ఎనిమిది నెలల పాటు ఉంటుందని.. పత్తి, కంది రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా మోసం చేస్తోందని అన్నారు. రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదని, తన అసమర్థతను మరోసారి బయట పెట్టుకున్నారని పేర్కొన్నారు. రైతు భరోసా అమలుపై ప్రభుత్వానికే చిత్తశుద్ధి లేదని.. రెండోపంట వేయకపోతే రైతుభరోసా ఇవ్వక పోవడం ఏమిటని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డి నిలదీశారు.



జాతీయ, అంతర్జాతీయ, క్రైమ్, వైరల్ న్యూస్

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/




# రష్యాపై '9/11' తరహా డ్రోన్ దాడి.. ఉక్రెయిన్ రివేంజ్...



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 21:** అమెరికాలోని న్యూయార్క్‌లో ఉన్న వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై జరిగిన 9/11 ఉగ్రదాడి దృశ్యాలు గుర్తున్నాయా ? అచ్చం అదే తరహాలో రష్యా లోని కజాన్ నగరంలోని భారీ ఆకాశ హార్మ్యంపై శనివారం డ్రోన్ దాడి జరిగింది. ఈ దాడి ఉక్రెయిన్ ఆర్మీ పనేనని వెల్లడైంది. ఈ సిటీ పరిధిలోని పలు అపార్ట్‌మెంట్లపై ఇదే తరహాలో ఎనిమిది డ్రోన్ దాడులు జరిగాయని తెలిసింది. ఉక్రెయిన్ ప్రయోగించిన చాలా డ్రోన్లను కూల్చేశామని రష్యా అధికార వర్గాలు వెల్లడించాయి. నివాస సముదాయాలపై జరిగిన డ్రోన్ దాడుల్లో ప్రాణనష్టం సంభవించలేదని తెలిపాయి. ఈ ఘటనల నేపథ్యంలో కజాన్‌లోని విమానాశ్రయాన్ని తాత్కాలికంగా మూసివేశారు. విమానాల రాకపోకలను ఆపేశారు. ఈవివరాలను రష్యా విమానయాన రంగ నియంత్రణ సంస్థ రోసావియాట్సియా వెల్లడించింది. ఇటీవలే 93 క్రూజ్, బాలిస్టిక్ క్షిపణులు, 200కు పైగా డ్రోన్లతో ఉక్రెయిన్‌పై రష్యా దాడులు చేసింది. ఆ దాడులకు ప్రతీకారంగానే ఇప్పుడు డ్రోన్లతో ఉక్రెయిన్ విరుచుకుపడింది. తమ దేశంపై రష్యా దాడులు కొనసాగినన్ని నాళ్లు.. ప్రతీకార దాడులు కూడా ఆగవని ఉక్రెయిన్ తేల్చి చెప్పింది.


## విద్యార్థినికి కడుపు చేసిన కెమిస్ట్రీ ఉపాధ్యాయుడు.. అబ్బాయికి జననం



**ఇయ్యాల్టి న్యూస్, క్రైం, డిసెంబర్ 21:** తమిళనాడు రాష్ట్రంలోని కడలూరు జిల్లా సేతియాతోపు పక్కన ఉన్న మంగళం ప్రాంతానికి చెందిన మలర్ సెల్వం.. అదే ఏరియాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కెమిస్ట్రీ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో పాఠశాలలో ప్లస్-2 చదువుతున్న విద్యార్థిని లైంగికంగా వేధించేవాడని సమాచారం.

ఈ స్టూడెంట్ ప్రస్తుతం చైన్నెలోని ఓ కాలేజీలో మొదటి సంవత్సరం చదువుతుంది. అయితే, ఈ నెల 15వ తేదీన కడుపునొప్పి రావడంతో చికిత్స కోసం చైన్నెలోని కీల్పాక్కం ప్రభుత్వాసుపత్రికి సదరు విద్యార్థిని వెళ్లింది. అప్పుడు ఆమెకి మగ పిల్లాడు పుట్టాడు. దీంతో విద్యార్థిని విషం తాగి సూసైడ్ చేసుకోవడానికి యత్నించింది. ఇది చూసిన హస్పటల్ సిబ్బంది ఆమెను రక్షించి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. ఇక, ఆ స్టూడెంట్ బంధువులు సెంబియం తోప్పు ఆల్ మహిళా పోలీస్ స్టేషన్‌లో కెమిస్ట్రీ టీచర్ పై ఫిర్యాదు చేశారు. కాగా, రంగంలోకి దిగిన పోలీసులు ఉపాధ్యాయుడు మలర్ సెల్వంను గురువారం అరెస్టు చేసి విచారణ చేశారు. ప్రాక్టికల్స్‌లో మార్కులు తగ్గిస్తానని బెదిరించి గతేడాది స్కూల్‌లో విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడినట్లు చెప్పాడని తేలింది. అయితే, సదరు కీచక ఉపాధ్యాయుడికి పెళ్లై పిల్లలు కూడా ఉన్నారు.

## రన్నింగ్ ట్రైయిన్ ఎక్కుతూ పట్టాల వద్ద పడిన వ్యక్తి.. సీన్ కట్ చేస్తే..?



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 21:** కదులుతున్న రైలు ఎక్కేందుకు ఒక వ్యక్తి ప్రయత్నించాడు. అయితే పట్టుతప్పిన అతడు ప్లాట్‌ఫారమ్ నుంచి జారి రైలు పట్టాల వద్ద పడ్డాడు. దీంతో రైల్వే స్టేషన్‌లోని ప్రయాణికులు ఆందోళన చెందారు. అయితే రైలు దాటిన తర్వాత ప్లాట్‌ఫారమ్ గోడ, రైలు పట్టాల మధ్య ఉన్న ఆ వ్యక్తి ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. బీహార్‌లోని సమస్తిపూర్‌లో ఈ సంఘటన జరిగింది. సమస్తిపూర్ రైల్వేస్టేషన్ నుంచి కదులుతున్న సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ ఎక్కేందుకు ఒక వ్యక్తి ప్రయత్నించాడు. అయితే తోపులాటకు పట్టుతప్పిన అతడు జారి ట్రాక్‌పై పడిపోయాడు.కాగా, రైలు కదులుతుండటంతో ఇది చూసిన మిగతా ప్రయాణికులు ఆందోళన చెందారు. వారి అరుపులు, కేకలతో అక్కడ గందరగోళ పరిస్థితి నెలకొన్నది. ఈ నేపథ్యంలో రైలు పట్టాల వద్ద పడిన ఆ వ్యక్తిని దాటి స్టేషన్ చివర వరకు వెళ్లిన ఆ రైలు ఆగింది. మరోవైపు ప్లాట్‌ఫారమ్ గోడ, రైలు పట్టాల మధ్య ఉన్న ఆ వ్యక్తి ప్రాణాలతో బయటపడ్డాడు. దీంతో కొందరు ప్రయాణికులు అతడ్ని ప్లాట్‌ఫారమ్‌పైకి చేర్చారు. అనంతరం ఆ వ్యక్తి ఆ రైలు ఎక్కడంతో అది ముందుకు కదిలింది. ఒకరు రికార్డు చేసిన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## అరబిక్ భాషలో రామాయణం, మహాభారతం.. కువైట్‌లో బుక్స్ రిలీజ్




**ఇయ్యాల్టి న్యూస్,వెబ్ డెస్క్, డిసెంబర్ 21:** భారతీయ ఇతిహాస గ్రంధాలు రామాయణం , మహాభారతం పుస్తకాలను అరబిష్ భాష లో తర్జుమా చేశారు. ఆ ట్రాన్స్‌లేట్ చేసిన పుస్తకాలను కువైట్‌లో ఇవాళ ప్రచురణకర్తలు ప్రదర్శించారు. ప్రధాని మోదీ కువైట్‌లో పర్యటిస్తున్న నేపథ్యంలో.. ఆ రెండు బుక్స్‌ను పబ్లిషర్స్ మీడియాకు ప్రజెంట్ చేశారు. రామాయణం, మహాభారత గ్రంధాలను అరబిక్ భాషలో రాసేందుకు రెండు ఏళ్లు పట్టినట్లు బుక్ పబ్లిషర్స్ పేర్కొన్నారు. రెండు పుస్తకాల నుంచి భారతీయ సంస్కృతిని అర్థం చేసుకున్నట్లు ట్రాన్స్‌లేటర్ తెలిపారు.

# మాజీ భార్యపై రివేంజ్.. 20 సంచుల చిల్లర నాణాలతో భరణం..!




**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 21:** విడాకులు తీసుకున్న తన మాజీ భార్య పై ఓ భర్త తన ప్రతీకారాన్ని తీర్చుకునేందుకు చేసిన ప్రయత్నం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. తమిళనాడులోని కోయంబత్తూర్ కు చెందిన ఓ జంట విడాకుల కేసును కోయంబత్తూర్ ఫ్యామిలీ కోర్టులో ఏడాది కాలంగా సాగుతోంది. ఈ కేసులో మధ్యంతర భరణం కింద భార్యకు రూ.2 లక్షలు చెల్లించాలని జడ్జి భర్తను ఆదేశించారు. మొదటి వాయిదాగా రూ.80000 చెల్లించాలని భర్త కోర్టుకు వచ్చాడు. ఈ డబ్బులను చెల్లించేందుకు అతడు 20 సంచుల నాణేలు ను కోర్టుకు తీసుకొచ్చాడు. నాణేలను లెక్కించుకోలేక మాజీ భార్య అవస్థలు పడితే ఆనందించాలన్నది భర్త ఉద్దేశం.అయితే సంచుల నిండా రూపాయి, రెండు రూపాయల నాణేల సంచులను చూసిన కోర్టు సిబ్బంది ఉలిక్కిపడ్డారు. అదే సమయంలో భర్త ఇచ్చే మెయింటెనెన్స్ కోసం ఎదురుచూస్తున్న అతని భార్య కూడా షాక్ కు గురైంది. ఇది చూసిన న్యాయమూర్తి ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఆ చిల్లరను తీసుకుని వెళ్లి.. డబ్బులను నోట్ల రూపంలో తీసుకుని రమ్మని ఆదేశించారు. దీంతో ఆ భర్త చేసేది ఏమీ లేక తాను తెచ్చిన నాణేల సంచులను తీసుకుని మళ్లీ కారులో తిరిగి తీసుకెళ్ళాడు. రూ.500 నోట్లగా మార్చి రూ.80 వేలు నగదును విడాకులు తీసుకున్న భార్యకు భరణంగా ఇచ్చాడని సమాచారం.భార్యపై కోపంతో భరణం మొత్తాన్ని నాణేల రూపంలో సేకరించేందుకు ఆ భర్త పడిన కష్టమంతా జడ్జి ఆదేశాలతో వృధా అయ్యింది. మాజీ భార్యపై ప్రతీకారం తీసుకోవాలనుకున్న తన ప్రయత్నం కాస్త జడ్జి ఆదేశాలతో బెడిసికొట్టినప్పటికి ఆ భర్త చేసిన చర్య మాత్రం వైరల్ గా మారింది. గత ఏడాది జూన్‌లోనూ రాజస్థాన్‌కు చెందిన ఓ వ్యక్తి ఇలానే భార్యకు రూ.55 వేల భరణాన్ని నాణేల రూపంలో ఇచ్చాడు. వీటిని అతడే లెక్కించాలనే షరతుతో కోర్టు నాణేలను అంగీకరించింది.

# కరెంట్ పోల్ ఎక్కిన యువకుడు.. అసలు విషయం తెలిసి అంతా షాక్!



**ఇయ్యాల్టి న్యూస్, సంగారెడ్డి, డిసెంబర్ 21:** మద్యం మత్తుల్లో కొంతమంది చేసే పనులు చాలా గమ్మత్తుతో పాటు.. కొంత టెన్షన్గా కూడా ఉంటాయి. కొంతమంది వాళ్ళు ఏం చేస్తున్నారో కూడా సోయి ఉండదు. అచ్చం ఇలాంటి ఘటన ఒకటి సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగింది.ఓ యువకుడు పట్టపగలు కరెంట్ పోల్ ఎక్కి హల్చల్ చేశాడు. రెండు గంటల పాటు స్థానికులతో పాటు పోలీసులకు చుక్కలు చూపించాడు.సంగారెడ్డి జిల్లా కేంద్రంలో వినోద్ అనే యువకుడు కరెంట్ పోల్ ఎక్కి అటు పోలీసులను, ఇటు అధికారులను ముప్పు తిప్పలు పెట్టాడు. రెండు గంటల పాటు కరెంట్ పోల్ పైనే ఉండి, అందరికి ముచ్చెమటలు పెట్టించాడు దీనికి కారణం ఏంటో తెలిస్తే మీరు కూడా షాక్ అవ్వాల్సిందే..! వినోద్ నిత్యం మద్యం సేవిస్తూ కుటుంబసభ్యులను వేధిస్తున్నాడు. దీంతో విసిగిపోయిన తండ్రి ఇంట్లో నుండి వెళ్లిపోమ్మన్నాడు. తండ్రి మాటలకు మనోభావాలు దెబ్బ తిన్నాయంటూ.. కరెంట్ పోల్ ఎక్కి.. నిరసనకు దిగాడు. ఎంతకీ కరెంట్ పోల్ దిగకుండా, సుమారు 2 గంటల పాటు హంగామా సృష్టించాడు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని యువకుడికి సర్దిచెప్పేందుకు ప్రయత్నించారు. తాను కరెంట్ పోల్ దిగాలంటే టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి రావాలని, అతను వస్తేనే కరెంట్ పోల్ దిగుతానని మారాం చేశాడు. కరెంట్ పోల్ పైన నుండి చిట్టిలు రాసి కింద ఉన్న పోలీసులకు వేశాడు వినోద్. ఇదే ఫైనల్ అని, ఈ విషయంలో ఇక ఎవరు చెప్పినా విననని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి రాకుంటే కరెంట్ పోల్ పైనుండి దూకేస్తానని బెదిరింపులకు పాల్పడ్డాడు. చివరికి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి వచ్చి నచ్చజెప్పడంతో చివరికి కరెంట్ పోల్ పైనుండి కిందకు దిగాడు వినోద్. 2 గంటల తరువాత వినోద్ కరెంట్ పోల్ దిగడంతో ఊపిరి పీల్చుకున్నారు పోలీసులు. ఇక వినోద్ కి లక్కీ ఏంటి అంటే.. తాను కరెంట్ పోల్ ఎక్కినప్పుడు..దాని పైన ఉన్నంత సేపు కరెంట్ లేకపోవడమే..!

# తల్లి క్యాన్సర్ చికిత్స కోసం దాచిన డబ్బులతో రమ్మీ ఆడిన కొడుకు.. చివరికి..?



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 21 :** చెన్నైలో ఆన్‌లైన్ గేమ్ వ్యసనానికి సంబంధించిన కొత్త కేసు వెలుగులోకి వచ్చింది. 26 ఏళ్ల యువకుడు తన తల్లి క్యాన్సర్ చికిత్స కోసం వచ్చిన డబ్బుతో ఆన్‌లైన్‌లో రమ్మీ ఆడాడు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు అతడిని తీవ్రంగా మందలించారు. ఈ ఘటనతో తీవ్ర మనస్తాపానికి గురైన అతడు టెర్రస్‌పై ఉన్న టీవీ కేబుల్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.చెన్నైలోని చిన్నమలైలోని రెండవ వీధిలో నివసించే ఆకాష్ చిన్న పనులు చేసేవాడు. అతని తండ్రి ఎనిమిదేళ్ల క్రితం చనిపోయాడు. సోదరుడు, తల్లి తో కలిసి ఉంటున్నాడు. కోవిడ్ సమయంలో ఆకాష్ కు ఆన్‌లైన్ రమ్మీ అలవాటైంది. అతని వ్యసనం పెరుగుతూ వచ్చింది. కొద్దిరోజుల క్రితం తన తల్లికి చికిత్స నిమిత్తం ఇంట్లో ఉంచిన రూ.30 వేలుతో ఆన్ లైన్ రమ్మీ ఆడాడు. ఇంట్లో ఉంచిన డబ్బులు కనిపించకపోవడంతో తల్లి, సోదరుడు విచారించారు. విషయం తెలియడంతో తీవ్రంగా మందలించారు. దీంతో ఆకాష్‌కి కోపం వచ్చి ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. శుక్రవారం రాత్రి ఆకాష్ ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు వెతకడం ప్రారంభించారు. ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ రావడంతో కంగారు పడ్డారు. కుటుంబసభ్యులు, సన్నిహితులు రాత్రంతా వెతికారు. తెల్లవారు జామున 3 గంటల సమయంలో కుటుంబ సభ్యులు డాబాపై చూసే సరికి ఆకాష్ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించారు. దీంతో కుటుంబ సభ్యులు కొట్టుపురం పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

# కొత్త 500,1000 నోట్లపై మోడీ కీలక ప్రకటన.. వీడియో వైరల్..




**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, డిసెంబర్ 21:** దేశంలో పెద్ద నోట్లు రద్దయి ఏడేళ్లు దాటింది. ఈ నోట్ల రద్దును వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ఎన్నో కేసులు నమోదయ్యాయి. వాటిపై సుదీర్ఘ విచారణ జరిపిన సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. డిమానిటైజేషన్‌ను సమర్థించింది. నోట్ల రద్దు తర్వాత భారత ఆర్థిక వ్యవస్థ మెరుగ్గానే ఉంది. కాగా.. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఓ వీడియో వైరల్‌గా మారింది. కొత్త రూ.500, రూ.2000 నోట్లను విడుదల చేస్తున్నట్లు ప్రధాని మోడీ ప్రకటించిన ఓ టీవీ న్యూస్ ఛానెల్ క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. చాలా మంది ఎక్స్ వినియోగదారులు ఈ వీడియోను తమ ఖాతాల్లో షేర్ చేసుకున్నారు. పీఎం మోడీ యొక్క ఈ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసి.. "కొత్త 500, 2000 నోట్లు వస్తున్నాయి." అని క్యాప్షన్‌లో రాసుకొచ్చాడు. కొందరు మళ్లీ నోట్లు రద్దవుతాయని భయాందోళనకు గురవుతున్నారు.

**వైరల్ అవుతున్న వీడియోలో నిజమెంత?**

ఈ వైరల్ వీడియోపై ఓ జాతీయ మీడియా సంస్థ దర్యాప్తు చేసింది. అందులో ఈ వీడియో పాతదని తేలింది. 8 నవంబర్ 2016 నాటి ఎకనామిక్ టైమ్స్ యొక్క ఎక్స్ పోస్టుగా గుర్తించారు.

దేశంలో 8 నవంబర్ 2016న పెద్ద నోట్ల రద్దు జరిగిన విషయం తెలిసిందే. గూగుల్‌లో దీనికి సంబంధించిన వీడియో కోసం సర్చ్ చేయగా.. ఓ యూట్యూబ్ ఛానెల్‌లో ఒక వీడియో కనిపించింది. ఎనిమిదేళ్ల క్రితం నాటి పాత రూ.500, రూ.1000 నోట్లను రద్దు చేసి దేశంలో కొత్త రూ.500, రూ.2000 నోట్లను విడుదల చేస్తామని ప్రధాని మోడీ ఈ వీడియోలో ప్రకటించారు. అప్పట్లో అన్ని మీడియా సంస్థలు ఈ వీడియోను తమ ఛానెల్స్‌లో ప్లే చేశాయి. ఈ క్లిప్ ఇప్పుడు వైరల్ అవుతోంది.

ఈ-పేపర్ తెలుగు డైలీ

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

ఆదివారం 22 -12-2024


‘చూసి ముర్వాలె’



## టాప్ గేర్‌లో టబు అందాల ఆరబోత.. 52 ఏళ్లు వచ్చాక కూడా ఓవర్‌గా!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 21:** హీరోయిన్లుగా పరిచయమైనా కొన్నేళ్ల పాటే ఇండస్ట్రీలో కొనసాగే పరిస్థితులు ఉన్నాయి. కానీ, కొందరు మాత్రం రెండు మూడు దశాబ్దాలుగా ఈ రంగంలో హవాను చూపిస్తూనే ఉన్నారు. అందులో సీనియర్ హీరోయిన్ టబు ఒకరు. చాలా కాలం క్రితమే హీరోయిన్‌గా ప్రయాణం మొదలు పెట్టిన ఈ భామ.. అప్పటి నుంచి తనదైన అందం, అభినయంతో మెప్పిస్తూనే ఉంది. ఈ మధ్య కాలంలో మరింత ఉత్సాహంతో సినిమాలు చేస్తూ బిజీగా గడుపుతోంది. అయినా సోషల్ మీడియాలో టబు గ్లామర్ ట్రీట్ ఇస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా ఈ బ్యూటీ ఓ పిక్ వదిలింది. అది మీకోసమే!





**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 21:** హిందీ సీరియళ్లు చూసేవారికి సంజీదా షేక్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పన్లేదు. అక్కడ ఆమె బుల్లితెర క్వీన్ గా వెలుగొందుతున్నది. పలు బాలీవుడ్ సినిమాలతో పాటు వెబ్ సిరీస్ లలో కూడా నటించింది.తాజాగా ఆమె షేర్ చేసిన హాట్ హాట్ పిక్స్ ఇంటర్ నెట్ ను షేక్ చేస్తున్నాయి.

## ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్న.. సంజీదా షేక్ హాట్ హాట్‌గా

## డాలస్‌లో అభిమానులతో... ముచ్చటించిన రామ్ చరణ్



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 21:** గేమ్ చేంజర్ ప్రీ రిలీజ్ ఈవెంట్ కోసం అమెరికా వెళ్లిన గ్లోబల్ స్టార్ రామ్ చరణ్... డాలస్ నగరంలో తన అభిమానులతో ముచ్చటించారు. డాలస్ లో శనివారం గేమ్ చేంజర్ గ్లోబల్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు హీరో అల్లు అర్జున్, నిర్మాత దిల్ రాజు తదితరులు అమెరికా తరలి వెళ్లారు. ఇక, ప్రీ రిలీజ్ ఈవెంట్ కు ముందు అభిమానులతో నిర్వహించిన కార్యక్రమంలో రామ్ చరణ్, దిల్ రాజు పాల్గొన్నారు.రామ్ చరణ్, కియారా అద్వానీ జంటగా సౌతిండియా స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపుదిద్దుకున్న చిత్రం గేమ్ చేంజర్. దిల్ రాజు నిర్మాణ సారథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం జనవరి 10న వరల్డ్ వైడ్ గ్రాండ్ గా రిలీజ్ కానుంది. రిలీజ్ డేట్ కు మరో మూడు వారాల సమయం మాత్రమే ఉండడంతో ప్రమోషన్స్ ఊపందుకున్నాయి. అందులో భాగంగానే అమెరికాలో ప్రీ రిలీజ్ ఈవెంట్ ఏర్పాటు చేశారు. అమెరికా గడ్డపై ప్రీ రిలీజ్ వేడుక జరుపుకుంటున్న మొట్టమొదటి భారతీయ సినిమాగా గేమ్ చేంజర్ చరిత్ర సృష్టిస్తోంది. తమన్ ఈ సినిమాకు సంగీతం అందించాడు. జరగండి జరగండి, రా మచ్చా పాటలు జనాల్లోకి బాగా వెళ్లాయి.




## ఆర్జీవికి ఏపీ ఫైబర్ నెట్ నోటీసులు.. వ్యూహం సినిమాకు ఎక్కువ డబ్బులు ఇచ్చారంటూ..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 21:** గతంలో డైరెక్టర్ ఆర్జీవీ ఎన్నికల ముందు వ్యూహం అనే సినిమా తీసిన సంగతి తెలిసిందే. వైఎస్ జగన్ జీవిత కథ ఆధారంగా ఈ సినిమా తీశారు. ఈ సినిమా థియేటర్స్ లో రిలీజయి వెంటనే ఏపీ ఫైబర్ నెట్ లో రిలీజయింది. అయితే అప్పటి ప్రభుత్వం, ఏపీ ఫైబర్ నెట్ ఇవ్వాల్సిన దానికంటే చాలా ఎక్కువ డబ్బులు వ్యూహం సినిమాకు గాను ఆర్జీవికి చెల్లించారని తాజాగా ప్రస్తుత ఏపీ ఫైబర్ నెట్ ఆర్జీవికి, అప్పటి ఫైబర్ నెట్ ఎండీకి, మరికొంతమందికి నోటీసులు ఇచ్చారు. ప్రస్తుత ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ జీవి రెడ్డి మాట్లాడుతూ.. వ్యూహం సినిమాకు ఫైబర్ నెట్ నుంచి రూ.1.15 కోట్లు అనుచిత లబ్ధి పొందినందుకు ఆర్జీవీతో పాటు అప్పటి ఫైబర్ నెట్ ఎండీ సహా పలువురికి నోటీసులు ఇచ్చాము. ఒక వ్యక్తి చూస్తే వంద రూపాయలు మాత్రమే ఇవ్వాలి. వ్యూహం సినిమాకు కేవలం 1863 వ్యూస్ ఉన్నాయి. ‘వ్యూహం’ సినిమాకు రూ.2.15 కోట్లు ఫైబర్ నెట్ తో అగ్రిమెంట్ చేసుకొని 1.15 కోట్లు చెల్లించారు. ఈ లెక్కన ఒక్కో వ్యూస్ కు 11 వేల రూపాయలు చెల్లించారు. రూ.11 వేలు చొప్పున ఇవ్వడంపై వివరణ కోరుతూ డైరెక్టర్ ఆర్జీవీకి లీగల్ నోటీసులు ఇవ్వడం జరిగింది అని తెలిపారు.

## పుష్పాగాడి రూల్.. 2000 కోట్ల క్లబ్‌లో

# పుష్ప 2..! బన్నీ మార్క్ సెట్..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 21:** ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన మూవీ పుష్ప 2. సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో రష్మిక కథానాయిక. ఈ మూవీ డిసెంబర్ 5న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. విడుదలకు ముందు నుంచే రికార్డులు సృష్టించిన ఈ మూవీ.. రిలీజ్ తరువాత అంతకు మించి జోరును ప్రదర్శిస్తోంది. అన్ని ఏరియాల్లో ఆల్‌టైమ్ రికార్డులు నెలకొల్పుతోంది. తాజాగా వందేళ్ల హిందీ సినీ చరిత్రలో ‘పుష్ప-2’ మూవీ ఓ సరికొత్త చరిత్ర సృష్టించింది. ఇప్పటి వరకు ఏ హిందీ సినిమా కూడా కలెక్ట్ చేయని విధంగా రూ.632.50 కోట్ల నెట్ వసూళ్లను సాధించింది. ఇప్పటి వరకు హాయ్యెస్ట్ వసూళ్లను సాధించిన చిత్రంగా ఉన్న‘స్త్రీ2’ చిత్రం లైఫ్ టైమ్ రన్‌ను కేవలం 15 రోజుల్లోనే అందుకోవడం విశేషం.ఇక ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రం 14 రోజుల్లో రూ.1508 కోట్ల గ్రాస్‌ను వసూలు చేసింది. విడుదలైన ఆరు రోజుల్లోనే రూ.1000 కోట్ల గ్రాస్ వసూలు చేసి భారతీయ సినీ చరిత్రలో కొత్త రికార్డు సృష్టించిన సంగతి తెలిసిందే.ఇప్పటికే ‘కేజీయఫ్2’ (రూ.1250 కోట్లు), ‘ఆర్ఆర్ఆర్’ (రూ.1,387 కోట్లు) ఆల్‌టైమ్ కలెక్షన్లు దాటేసిన ‘పుష్ప2’.. ‘బాహుబలి2’ (రూ.1810 కోట్లు) వసూళ్లను దాటే దిశగా వేగంగా దూసుకువెలుతోంది.






**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 21:** టాలీవుడ్ టూ బాలీవుడ్ ఎంతోమంది హీరోయిన్లు ఉన్నా.. కొంతమందికి ముద్దుగుమ్మలకి మాత్రమే స్టార్‌డమ్ వస్తుంది, కొందరే తమ అందం, అభినయంతో ఆడియన్స్‌ని ఇన్‌ఫ్లూయెన్స్ చేయగలరు. అలాంటి వారిలో మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా కూడా ఒకరు. టీనేజ్‌లోనే హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన ఈ పంజాబీ ముద్దుగుమ్మ.. దాదాపు రెండు దశాబ్ధాలుగా నటిస్తూనే ఉన్నారు. తమన్నాతో పాటు కెరీర్ స్టార్ట్ చేసినవాళ్లు ఫేడవుట్ అవ్వడమో, పెళ్లి చేసుకుని లైఫ్‌లో సెటిల్ అవ్వడమో చేస్తుంటే ఆమె మాత్రం ఇప్పటికీ చేతినిండా ఆఫర్లతో బిజీగా ఉంటూనే ఇలా ఫోటోలు వదులుతూ గ్లామర్ ట్రీట్ ఇస్తోంది. .

## మిల్కీబ్యూటీ గ్లామర్ ట్రీట్ .. చూస్తే హీటెక్కి పోవాల్సిందే!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, డిసెంబర్ 21 :** సాక్షి ద్వివేది.. ఈ పేరుకు తెలుగులో పెద్దగా పరిచయం లేదు. కానీ బాలీవుడ్‌లో మాత్రం బాగానే పాపులారిటీ ఉంది ఈ అమ్మాయికి. అక్కడ మోడలింగ్‌తో పాటు అప్పుడప్పుడూ సినిమాలు కూడా చేస్తుంది సాక్షి. సీరియల్స్ కూడా చేస్తూ బిజీగా ఉంటుంది ద్వివేది. సోషల్ మీడియాలో ఈమె ఫాలోయింగ్ కూడా బాగానే ఉంది. అందుకే హాట్ ఫోటోస్ అప్‌డేట్ చేస్తూ ఉంటుంది.

## బాలీవుడ్ భామ సాక్షి ద్వివేది బికినీ ఫోటోషూట్.. చూపుల్తోనే ప్రాణం తీస్తూ.....




PUBLISHED PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA.. Editor : **RR RATHNA**, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad, Telangana-500013.

**RNI NO. T/TG/2024/1093..** Mobile No : 7013794396, 9949152338, Website : www.eyyaltynews.com EMAIL.. ramannews9@gmail.com